



కీసరగుట్టపై అభిషేకాలు





పాంబండపై దీపోత్సవంలో మహిళలు



ఎదులాబాద్‌లో శివలింగం



చీర్యాల్ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వ్రతాలు





కీసరగుట్టపై జ్వాలా తోరణం

దేదీప్యమానం

కీసరగుట్టలో ఘనంగా జ్వాలాతోరణం

చీర్యాల్‌లో సత్యనారాయణ వ్రతాలు

భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

కీసర/కులకచర్ల, నవంబరు 15,(ఆంధ్రజ్యోతి): కార్తీక పౌర్ణమి సందర్భంగా వికారాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని శైవక్షేత్రాలు శుక్రవారం భక్త సంద్రంగా మారాయి. తెల్లవారుజాము నుంచే ఆలయానికి భక్తుల తాకిడి ప్రారంభమైంది. రామలింగేశ్వర స్వామికి అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. మహిళలు కార్తీక దీపాలు వెలిగించి నైవేద్యం సమర్పించారు. కీసరగుట్ట భక్తులతో కిటకిటలాడింది. అర్చకులు గర్భాలయంలోని మూలవిరాట్‌కు తెల్లవారుజామున మూడు గంటలకు నిత్యసేవలో భాగంగా శ్రీ మహన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించిన అనంతరం భక్తులకు ఆర్జిత సేవలకు అనుమతిచ్చారు. ప్రత్యేక పూజల్లో భాగంగా కార్తీక శుద్ధ పౌర్ణమిని సందర్భంగా ఆలయంలో జ్వాల తోరణం కనుల పండువగా జరిగింది. ఆలయ మహాద్వారానికి వరి గడ్డితో ఏర్పాటు చేసిన తోరణం కింది నుంచి భక్తులు ప్రదక్షిణలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అదే విధంగా ఆలయం వెలుపల శివ లింగాలకు అభిషేకాలు చేసి, కార్తీక దీపాలు వెలిగించారు. అదేవిధంగా చీర్యాల్ శ్రీ లక్ష్మీ నరసింహ్మ స్వామి ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు ఘనంగా జరిగాయి. ఈ మేరకు భక్తులు ఉదయం 5 గంటల నుంచే అధిక సంఖ్యలో విచ్చేసి సత్యనారాయణ వ్రతాలు ఆచరించారు. పలు ఆలయాల్లో అన్నదానం చేశారు.

పాంబండ గిరిప్రదక్షిణ

కులకచర్ల మండలంలోని పాంబండ శివనామస్మరణతో మారుమోగింది. రామలింగేశ్వరస్వామి గిరి ప్రదక్షిణలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. అదే విధంగా పాంబండపై కార్తీక పౌర్ణమి సందర్భంగా దీపారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని 10వేల దీపాలను వెలిగించారు. గిరి ప్రదక్షిణలో వక్త భాస్కరయోగి, ఎన్నె ఈశ్వరప్ప, కరణం ప్రహ్లాద్‌రావు, వెంకటయ్యగౌడ్, సౌమ్యరెడ్డి, భీమ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మెథడిస్టు జాతరకు
పోటెత్తిన భక్తులు
ప్రార్థనలు, భజనలతో
సందడిగా మారిన ప్రాంగణం
ఏసు శిలువ వద్ద ప్రార్థనలు
హాజరైన తాండూరు
ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

7



అక్రమంగా షాపింగ్ కాంప్లెక్స్
నిర్మాణం
పలుమార్లు ఫిర్యాదు చేసినా
పట్టించుకోని అధికారులు
కోర్టును ఆశ్రయించిన
కౌన్సిలర్ శ్రీలత

6



అట్టహాసంగా రాష్ట్రస్థాయి
ఖోఖో పోటీలు
తాండూరులో అండర్ -17
బాలుర పోటీలు
120 మంది
క్రీడాకారుల హాజరు

7

గోల్‌మాల్!

గోదాం నుంచే నేరుగా రేషన్ బియ్యం పక్కదారి

పరిగి ఎంఎల్ఎస్‌లో
ఔట్ సోర్సింగ్ ఉద్యోగిదే హవా!
తూకాల్లో భారీగా తరుగు
గగ్గోలు పెడుతున్న రేషన్ డీలర్లు

రేషన్ బియ్యం సరఫరాలో అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. ఎవరి స్థాయిలో వారికి సంపాదనే ధ్యేయంగా మారింది. గోదాం (ఎంఎల్ఎస్) దగ్గర నుంచి గ్రామాలకు రేషన్ బియ్యం తరలించే వరకు అవినీతి చోటు చేసుకుంటోంది. పరిగిలోని పౌరసరఫరాల పాయింట్‌లో ఓ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి చెప్పిందే వేదంగా మారింది. అతని మాట వినకపోతే బియ్యం పంపడంలో జాప్యంతో పాటు సరఫరాలో బియ్యం కోటా కట్ చేస్తారని స్వయంగా డీలర్లే పేర్కొంటున్నారు. ఇక్కడ గోదాం పాయింట్‌కు ఇన్‌చార్జిగా డిప్యూటీ తహసీల్దార్ స్థాయి అధికారి ఉన్నప్పటికీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగిదే హవా కొనసాగుతోంది.



పరిగిలోని పౌరసరఫరాల పాయింట్

పరిగి, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): పౌర సరఫరాల శాఖ గోదాముల(ఎంఎల్ఎస్) దగ్గర నుంచి గ్రామాలకు రేషన్ బియ్యం తరలించే వరకు అక్రమాలు చోటు చేసుకుంటున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. బియ్యం తూకంలో భారీ వత్యాసం వస్తోంది. బియ్యం సరఫరాలో గోదాముల్లోనే అధికారులు బియ్యం కాజేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎంఎల్ఎస్ పాయింట్‌లలో జరుగుతున్న అక్రమాలతో రేషన్ డీలర్లు సైతం నష్టపోతున్నారు. అయితే ప్రభుత్వం సరఫరా చేస్తున్న బియ్యం రేషన్ డీలర్లకు చేరే క్రమంలో అనేక అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. పరిగిలోని పౌరసరఫరాల పాయింట్‌లో ఓ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి చెప్పిందే వేదం, అతని మాట వినకపోతే బియ్యం పంపడంలో జాప్యంతో పాటు సరఫరాలో బియ్యం కోటా కట్ చేస్తారని స్వయంగా

మిగతా 8వ పేజీలో...



గోదాం నుంచే పక్కదారి

పరిగిలోని సరఫరా చేసే గోదాం నుంచి రేషన్ బియ్యం భారీగా పక్కదారి పడుతుందనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. రేషన్ డీలర్లకు తరుగుతో మిగిలే బియ్యంతో పాటు, హాస్టళ్లు, మధ్యాహ్నా భోజనం, రెసిడెన్షియల్ స్కూళ్లకు సంబంధించి బియ్యం పక్కదారి పడుతున్నాయి. హాస్టళ్ళు, ఇతర విద్యా సంస్థలకు కూడా బియ్యం సరిగ్గా పంపిణీ చేయడం లేదనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. పరిగి గోదాం నుంచే రేషన్ బియ్యం ఏకంగా లారీల చొప్పున బయటి మార్కెట్‌కు తరలిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. పౌరసరఫరాల అధికారులు, ఇక్కడ పని చేసే ఓ ఉద్యోగి కలిసి వందల క్వింటాళ్ల బియ్యాన్ని బహిరంగ మార్కెట్లకు తరలిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.



లారీ నుంచి మరో లారీలోకి లోడింగ్ (ఫైల్)

కల్యాణ వైభోగమే..

ఘనంగా అనంతపద్మనాభుడి పరిణయం

కనుల పండువగా రథోత్సవం.. వేలాదిగా తరలి వచ్చిన భక్తజనం



స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

వికారాబాద్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : అనంతగిరి అనంతపద్మనాభ స్వామి జాతర ఉత్సవాలు కనుల పండుగగా జరుగుతున్నాయి. శుక్రవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్చకులు రాత్రికి స్వామి వారి కల్యాణం నిర్వహించి అనంతరం రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భక్తులు వేలాదిగా తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. శని, ఆదివారాల్లో వికారాబాద్ నుంచే కాకుండా పరిగి, తాండూరు, కొడంగల్, జహీరాబాద్, హైదరాబాద్‌తో పాటు కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు పెద్ద ఎత్తున అనంతపద్మనాభస్వామిని దర్శించుకునేందుకు రానున్నారు. డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి నేతృత్వంలో పోలీసులు పటిష్టబందోబస్తు నిర్వహించారు. స్వామివారిని ఎమ్మెల్యే కాలే యాదయ్య కుటుంబ సమేతంగా వచ్చి దర్శించుకోగా, ఆలయ అర్చకులు సన్మానించి జ్ఞాపికను అందజేశారు. అనంతగిరి ఆధ్యాత్మిక వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భజన కార్యక్రమాల్లో భాగంగా గీతాపారాయణం చేశారు.



పద్మనాభుడి రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

పుష్కరిణి ప్రక్షాళన పట్టించుకోని అధికారులు

అనంతపద్మనాభ స్వామి ఆలయానికి వేలాది మంది భక్తులు తరలి రాగా ఆలయ అధికారులు అందుకు తగ్గ ఏర్పాట్లు చేయడంలో విఫలమయ్యారు. భక్తులు స్నానాలు చేసేందుకు పుష్కరిణి ఉన్నా పూర్తిగా మూసి వేశారు. స్నానాలు చేసేందుకు భక్తులు ఇబ్బందులు పడ్డారు. మహిళలకు సరైన సౌకర్యాలు, సరిపడా మరుగుదొడ్లు లేక పోవడంతో అవస్థలు పాలయ్యారు. ఆలయానికి ఆదాయం వస్తున్నప్పటికీ భక్తులు వసతి ఏర్పాట్లు చేయడంలో అధికారులు విఫలమవుతునే ఉన్నారు.



లగచర్ల గ్రామంలో జన సంచారం

ఇళ్లకు రాని యువకులు

అధికారులపై దాడి ఘటనతో
తగ్గని భయాందోళన
పులిచర్లకుంట, రోటిబండ
తండాలో తీవ్ర ప్రభావం
లగచర్లలో సద్దుమణిగిన
పరిస్థితులు

బొంరాస్‌పేట్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): అధికారులపై దాడికి పాల్పడి రాష్ట్రంలో సంచలనం రేపిన ఘటనలో కొడంగల్ నియోజకవర్గం, దుద్యాల మండలంలోని లగచర్ల గ్రామం భయాందోళనల నుంచి క్రమంగా తేరుకుంటోంది. లగచర్లలో అధికారులపై దాడి చేసిన ఘటనతో లగచర్ల, రోటిబండ, పులిచర్లకుంట తండా, హకీంపేట్, పోలేపల్లి గ్రామాల్లో భయాందోళనలు నెలకొన్న విషయం తెలిసిందే. అధికారులపై దాడి ప్రభావం పులిచర్లకుంట తండా, హకీంపేట్, పోలేపల్లి గ్రామాల్లో జన

మిగతా 8వ పేజీలో...



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కలెక్టర్

గిరిజనులకు పెద్దపీట

» కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్, నవంబరు 15: గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపర్చేందుకు ప్రభుత్వం పథకాలను అమలు పర్చాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో గిరిజన గౌరవదినోత్సవ సమారోహం నిర్వహించగా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. గిరిజన ప్రాంతాల్లో జీవనోపాధి, తాగునీరు, వైద్య సౌకర్యంతో నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా బాలికల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది.

రేపే గ్రూప్-3 పరీక్ష

జిల్లాలో 31 పరీక్ష కేంద్రాలు

పకడ్బందీ ఏర్పాట్లు చేసిన జిల్లా యంత్రాంగం
పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

వికారాబాద్, నవంబరు15 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : గ్రూప్-3 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. ఈనెల 17, 18వ తేదీల్లో నిర్వహించనున్న ఈ పరీక్షల కోసం జిల్లాలో 31 కేంద్రాలు ఏర్పాటు చేయగా, 10,196 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నారు. వికారాబాద్‌లో 14 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా, తాండూరులో 11, పరిగిలో 5, పూడూరులో ఒక కేంద్రం ఏర్పాటు చేశారు. గ్రూప్-3 పరీక్ష 17వ తేదీ, ఆదివారం రెండు విడతల్లో జరగనుంది. ఉదయం 10 నుంచి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు జరగనుంది. 18వ తేదీ, సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్ష కొనసాగనుంది. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు పరీక్ష ప్రారంభం కావడానికి గంట ముందుగానే కేంద్రాలకు

మిగతా 8వ పేజీలో...



వికారాబాద్‌లో పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్ సుధీర్

సందేహాల నివృత్తికి టోల్‌ఫ్రీ నెంబర్ 08416-235291

గ్రూప్-3 పరీక్షకు సంబంధించి కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఏమైనా సమస్యలు, సందేహాలు తలెత్తితే.. ఈనెల 18వ తేదీ వరకు ఉదయం 8 నుంచి రాత్రి 10 గంటల వరకు టోల్‌ఫ్రీ నెంబర్ 08416-235291కు కాల్ చేసి నివృత్తి చేసుకోవచ్చని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ తెలిపారు.

అక్రమంగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం

తాండూరు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): అనుమతులు పొందకుండా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌పై చర్యలు తీసుకోవాలని తాండూరు మున్సిపల్ కమిషనర్‌ను హైకోర్టు ఆదేశించింది. ఫిర్యాదులు వచ్చినా పట్టించుకోక పోవడంపై హైకోర్టు న్యాయమూర్తి కమిషనర్‌ను ప్రశ్నిస్తూనే అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి ఆర్డర్‌ను పాస్ చేశారు. తాండూరు పట్టణం శివాజీచౌక్‌లోని మల్‌రెడ్డిపల్లి మార్గంలో భారీషాపింగ్ కాంప్లెక్స్‌ను నిర్మించారు. అ అక్రమ నిర్మాణంపై కౌన్సిలర్ శ్రీలత అభ్యంతరం వ్యక్తం చేస్తూ మున్సిపల్ కమిషనర్‌కు అప్పట్లో ఫిర్యాదు చేశారు. అయినా స్పందన లేక పోవడంతో


తాండూరు శివాజీ చౌక్‌లో నిర్మించిన దుకాణాల సముదాయం

ఆమె హైకోర్టులో మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు పట్టించుకోవడం లేదని పిటిషన్ వేశారు. నిర్మాణదారులను పార్టీ చేస్తూ హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ కేసుకు సంబంధించి ఈనెల 4న హైకోర్టు వెలువరించిన తీర్పును కౌన్సిలర్ శ్రీలత మీడియాకు తెలియజేశారు. నాలుగు వారాల వ్యవధిలో ఈ ఆర్డర్‌ను అమలు చేయాలని న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. కాగా హైకోర్టు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు ఆదేశాలు ఇచ్చిందని కౌన్సిలర్ సాహు శ్రీలత తెలిపారు. కోర్టు ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవాలని కోరారు.

నాటడం నరకడం ఎందుకు?

రోడ్డుపక్కన ఏపుగా పెరిగిన చెట్లకొమ్మలు నరికివేత

యాచారం, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాల్లో రెండు రోజులుగా ట్రాన్స్‌కో అధికారులు చెట్ల కొమ్మలు నరికి వేయిస్తున్నారు. ఐదేళ్ల క్రితం విద్యుత్ వైర్ల కింద ప్రజాప్రతినిధులు, విద్యార్థులు హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. అవి నేడు ఏపుగా పెరిగి నీడ నిస్తున్నాయి. ఈక్రమంలో గురువారం మండల కేంద్రంలోని హైదరాబాద్-సాగర్ ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న చెట్ల కొమ్మలన్నింటినీ అధికారులు నరికివేయించారు. మండల కేంద్రంలోని గాంధీజీ విగ్రహం వెనకాల ఉన్న చెట్లకొమ్మలను నరికి చేతులు దులుపుకున్నారు. కొమ్మలు విగ్రహంపై పడి ఉన్నాయి. శుక్రవారం కూడా వాటిని తీయించలేకపోయారు. చౌదర్‌పల్లి, మొండిగౌరెల్లి, నల్లవెల్లి తదితర గ్రామాల్లో రోడ్డు పక్కన ఎల్టీ 11 కేవీ విద్యుత్ వైర్ల కింద ఉన్న చెట్ల కొమ్మలన్నింటినీ నరికివేయించారు. మొక్కలు నాటిన పిదప నరకడమెందుకని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.


గాంధీజీ విగ్రహం వద్ద చెట్లకొమ్మలు నరికి చేతులు దులుపుకున్న అధికారులు


యాచారంలో చెట్ల కొమ్మలను నరికి వేయించిన అధికారులు

'సర్వే' విధులకు గైర్హాజరైన టీచర్లపై చర్యలు తీసుకోవాలి

రంగారెడ్డి అర్బన్, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): సమగ్ర సర్వే విధులకు గైర్హాజరు కావడంతో పాటు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని సమాజ్‌వాదీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కటికెల శ్రీహరి ముదిరాజ్ ప్రభుత్వాన్ని కోరారు. ఈమేరకు గురువారం కలెక్టర్ నారాయణరెడ్డిని ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈనెల 10న ప్రభుత్వ ఆదేశాలను ధిక్కరించి.. కేటాయించిన గ్రామాల్లో సర్వే చేయకుండా గైర్హాజరైన ఏడుగురు ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని కోరినట్లు శ్రీహరి తెలిపారు.

ఫ్యాబ్‌సిటీ భూ నిర్వాసితులకు అండగా ప్రభుత్వం

- అందరికీ న్యాయం జరిగేలా కృషి చేస్తాం
- మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి కేఎల్లార్


ఫ్యాబ్‌సిటీ భూ నిర్వాసితులతో మాట్లాడుతున్న కేఎల్లార్

మహేశ్వరం, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): ఫ్యాబ్‌సిటీ భూ నిర్వాసితులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, భూములు కోల్పోయిన ప్రతీ రైతుకు తగిన న్యాయం చేస్తామని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి(కేఎల్లార్) అన్నారు. శుక్రవారం జెన్నాయిగూడ, రావిరాల గ్రామాల రైతులు తుక్కుగూడలోని కేఎల్లార్ కార్యాలయంలో కలిసి సమస్యను వివరించారు. ఆయన మాట్లాడుతూ ఫ్యాబ్‌సిటీ కోసం దాదాపు 20 ఏళ్ల క్రితం అప్పటి ఏపీఐఐసీ ఆధ్వర్యంలో కొందరు రైతుల భూములను స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. అప్పటి నుంచి భూ నిర్వాసితులకు తగిన పరిహారం ఇవ్వడంలో ప్రభుత్వాలు ముందుకు రాలేదన్నారు. 2022లో టీఆర్ఎస్ ప్రభుత్వం స్థానిక నాయకుల సమక్షంలో ఫ్యాబ్‌సిటీ రైతులకు లే అవుట్ చేసి ప్లాట్లు ఇస్తామని చెప్పగా.. పలు కారణాల చేత సమస్య పరిష్కారం కాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సమస్య పరిష్కారానికి ముందుకు వస్తుందని, భూములు కోల్పోయిన ప్రతీ రైతు కుటుంబానికి తగిన న్యాయం జరిగేలా తాను బాధ్యత తీసుకుంటానన్నారు. కాస్తుదారులకు ఎకరాకు 150 గజాలు, సీలింగ్ పట్టాదారులకు 250 గజాలు, 38 ఈ పట్టాదారులకు ఎకరానికి 600 వందల గజాల చొప్పున ప్లాట్లు ఇప్పించే బాధ్యత తీసుకుంటానని జెన్నాయిగూడ భూ నిర్వాసితులకు కేఎల్లార్ హామీ ఇచ్చారు. పాండు రంగారెడ్డి, నర్సింహ, మాధవరెడ్డి, యాదయ్య, భిక్షపతి, శ్రీశైలం, లక్ష్మయ్య, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

సహకార సంఘాల బలోపేతానికి కృషి చేయాలి

తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ యూనియన్ ఎండీ అన్నపూర్ణ

ఇబ్రహీంపట్నం, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): సహకార సంఘాలు బలోపేతమైనప్పుడే ప్రజలకు చేరువ అవుతాయని.. ఈ దిశగా కృషి జరగాల్సి ఉందని తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ యూనియన్ ఎండీ అన్నపూర్ణ అన్నారు. సహకార వారోత్సవాల సందర్భంగా శుక్రవారం ఉప్పరిగూడ ప్యాక్స్‌లో జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఇప్పటికే సహకార సంఘాల ద్వారా వ్యవసాయ అనుబంధ రంగాలకు రుణాలు ఇస్తున్నామని.. పంట రుణాలు, బంగారంపై రుణాలు అందిస్తున్నామన్నారు. సంఘాల్లో డిపాజిట్లను పెంచుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఉప్పరిగూడ ప్యాక్స్ ఛైర్మన్ పాండురంగారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కో-ఆపరేటివ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ (ఫ్యాకల్టీ) సురేఖ, డీసీసీబీ ఛైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, రాచకొండ మైలారం, మంచాల, యాచారం ప్యాక్స్ ఛైర్మన్లు బిట్ల వెంకట్‌రెడ్డి, హన్మంత్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, సీఈవో బి.గణేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న జంగారెడ్డి

కందుకూరు, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.జంగారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని పాషా నరహరి భవనంలో సీపీఎం జిల్లా నాయకులు డి.రాంచందర్, పి.అంజయ్యల అధ్యక్షతన జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో నూతనంగా తెచ్చిన రైతు కార్మిక చట్టాలు పెట్టుబడిదారులకు అనుకూలంగా మారుస్తూ రైతుల పొట్టకొట్టే ప్రయత్నం చేస్తున్నట్లు ఆరోపించారు. సీపీఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం.చంద్రమోహన్, రైతు సంఘం కార్యదర్శి బి.మధుసుధన్‌రెడ్డిలు మాట్లాడుతూ కేంద్రం 56 కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్ల పేరుతో కార్మికులు సమస్యలపై కనీసం సమ్మెచేసే హక్కు లేకుండా చేశారని ఆరోపించారు. ఈనెల 18న మోదీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నగరంలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర సదస్సును నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్మికులు, రైతు సంఘం నేతలు పెద్దసంఖ్యలో తరలిరావాలని కోరారు. సీఐటీయూ జిల్లా శ్రామిక మహిళా కన్వీనర్ కవిత, జిల్లా నాయకులు కీసరి నర్సిరెడ్డి, రైతు సంఘం నాయకులు ఎ.కుమార్, బి.శ్రీనివాస్, బుట్టి బాల్‌రాజ్, స్వప్న, నర్సింహ, బుగ్గరాములు, ఎల్లేష్, తావ్రునాయక్, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం కండి



మాట్లాడుతున్న విష్ణువర్ధన్‌రెడ్డి

షాద్‌నగర్ అర్బన్, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): బీజేపీ సభ్యత్వాలను పూర్తి చేసి, మున్సిపల్ ఎన్నికలకు సన్నద్ధం కావాలని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, అందె బాబయ్యలు పిలుపునిచ్చారు. షాద్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో సభ్యత్వ నమోదుపై శుక్రవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ బీజేపీకి అనుకూల పవనాలు వీస్తున్నాయని, రాష్ట్రంలో పార్టీకి మంచి భవిష్యత్తు ఉందని, దానికి సాక్ష్యం లోక్‌సభ ఎన్నికల ఫలితాలేనని వివరించారు. బీజేపీ సభ్యత్వాలను తీసుకోవడానికి ప్రతీఒక్కరు ఆసక్తి కనబరుస్తున్నారని తెలిపారు. ఈనెలాఖరులోపు సభ్యత్వాలను పూర్తిచేసి, స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. షాద్‌నగర్ పట్టణంలో సైతం మున్సిపల్ కౌన్సిలర్లుగా గెలువడానికి మంచి అవకాశం ఉందని, అన్ని వార్డుల్లో పోటీ చేసి, విజయం సాధించడానికి సన్నద్ధమై సానుకూల వాతావరణాన్ని కల్పించుకోవాలని కోరారు. పట్టణ శాఖ అధ్యక్షుడు హరిభూషణ్ పటేల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు చెంది మహేందర్‌రెడ్డి, అందాపురం నర్సింహగౌడ్, ప్యాట అశోక్, ఇస్నాతి శ్రీనివాస్, చెట్ల వెంకటేష్, మోహన్‌సింగ్, బాల్‌రెడ్డి, నర్సింహ, శివశంకర్, ప్రవీణ్, బాల్‌రాజ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రేణుకా ఎల్లమ్మ కల్యాణోత్సవం



కల్యాణంలో పాల్గొన్న భక్తులు

కేశంపేట, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని లింగంధనలో శుక్రవారం రేణుకా ఎల్లమ్మ కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధర్‌రెడ్డిలు వేర్వేరుగా హాజరయ్యారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అమ్మవారి కృపకు అందరు పాత్రులు కావాలని వారు అకాంక్షించారు. గ్రామ మాజీ సర్పంచ్ మధుసూదన్‌గౌడ్, ఏఎంసీ మాజీ చైర్మన్ యాదయ్య యాదవ్, మాజీ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్, పాపిరెడ్డగూడ మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి, యాదయ్య, నాగిళ్ల కృష్ణయ్య, ప్రతాప్, రామస్వామి, నాగిళ్ల వెంకటేష్, రాంరెడ్డి, అంజనేయులు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వీరేశ్, రాజేందర్‌రెడ్డి, కరుణాకర్ రెడ్డి, భాస్కర్ గౌడ్, రమేష్, కొడూరు రాములు, తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియంత్రణకు నలుగురు హైడ్రా వలంటీర్లు



మేడ్చల్ టౌన్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): మేడ్చల్ పట్టణ జాతీయ రహదారిపై పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను నియంత్రించటానికి ట్రాఫిక్ పోలీసులతో పాటు అదనంగా నలుగురు హైడ్రా వాలంటీర్లను నియమించారు. ఇటీవల ఆంధ్రజ్యోతిలో 'ట్రాఫికర్' అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి స్పందించిన ట్రాఫిక్ పోలీస్ ఉన్నతాధికారులు మేడ్చల్ పట్టణంలోని జాతీయ రహదారిపై ట్రాఫిక్ సమస్య నయంత్రణకు కట్టుదిట్టమైన చర్యలకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా నలుగురు హైడ్రా వలంటీర్లను నియమించారు. ప్రస్తుతం ఇద్దరు వలంటీర్లు విధుల్లో చేరగా మరో ఇద్దరు చేరాల్సి ఉంది. పట్టణంలోని పెద్దచెరువు కాలువ నుంచి ఆర్టీసీ కాలనీ వరకు వాహనాల రద్దీ ఏర్పడకుండా నలుగురు విధులు నిర్వహిస్తారని అధికారులు తెలిపారు. రాంగ్ రూట్‌లో వచ్చే వాహనాల నియంత్రణ, రోడ్డు పక్కన పార్కింగ్‌లను నియంత్రించటంతో పాటు, రోడ్డు మధ్య వాహనాలు బ్రేక్ డౌన్ అయితే వెంటనే అక్కడికి చేరి ట్రాఫిక్ తమ సిబ్బందితో కలిసి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటారని అధికారులు తెలిపారు. రోడ్డు పనులు ముగిసేవరకు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు చేపడుతున్నట్లు మేడ్చల్ ట్రాఫిక్ సీఐ హనుమాన్ గౌడ్ తెలిపారు.

జాతర స్టాల్స్ హిందువులకే కేటాయించాలి



మాట్లాడుతున్న భగరంగ్ ధళ్ తెలంగాణ ప్రముఖ్ శివరాములు

వికారాబాద్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): ఆలయం ఆధ్వర్యంలో నిర్వహించే జాతరలో స్టాల్స్ హిందువులకే కేటాయించాలని భజరంగ్ ధళ్ తెలంగాణ ప్రముఖ్ శివరాములు అన్నారు. అనంతగిరికి శుక్రవారం వచ్చిన ఆయన ఆలయ ఈవో, ట్రస్టీలతో మాట్లాడారు. అనంతరం అనంతగిరి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కళా వేదికలో ప్రసంగించారు. హిందువులకు అన్యాయం జరిగితే ఊరుకోమన్నారు. స్టాల్స్ హిందువులకే కేటాయించాలని, లేదంటే ఈవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. సౌకర్యాలు సమకూర్చడంలో ఆలయ ఈవో విఫలమయ్యారని విమర్శించారు. పుష్కరిణిని బాగు చేసి భక్తులకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు.

ఆనాటి ఆటలేమాయె!

- కనుమరుగైన బొంగరం, గిల్లిదండ, గోటీలు
- నేడు నాలుగు గోడల మధ్యనే పిల్లల ఆటలు
- ఫోన్లు, కంప్యూటర్లకే అతుక్కుపోతున్న బాల్యం
- పాఠశాలల్లోనూ తగ్గిన గేమ్స్
- అనారోగ్యం పాలవుతున్న పిల్లలు



కోతికొమ్మచ్చి ఆడుతున్న బాలురు

తాండూరు రూరల్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): సంప్రదాయ ఆటలకు కాలం చెల్లింది. ప్రస్తుత పోటీ ప్రపంచంలో చిన్నారులు సెల్‌ఫోన్లకే పరిమితమవుతున్నారు. పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం, సెల్‌ఫోన్ల వినియోగం పిల్లలపై ప్రభావం చూపిస్తోంది. మైదానాలకు వెళ్లి ఆడే ఆటల కంటే ఇంట్లో కూర్చుని ఆడే ఆటలపైనే చిన్నారులు ఎక్కువ మక్కువ చూపుతున్నారు. ఒకప్పుడు పల్లెల్లో కనిపించిన బొంగరం, గోటీలు, కోతి కొమ్మచ్చి, దాగుడు మూతలు, అష్టాచమ్మా వంటి ఆటలు ఇప్పటి కాలం పిల్లలకు తెలియవంటే నమ్మశక్యం కాదు. ప్రస్తుతం పిల్లలు ఖరీదైన, ఆధునిక ఆటలవైపే మొగ్గు చూపుతున్నారు. ఫోన్, వీడియోగేమ్, కంప్యూటర్‌లోని ఆటలు, కార్‌రేస్, స్నూకర్, క్రికెట్, బాక్సింగ్, ఫైరింగ్ తదితర ఆటలవైపు ఆసక్తి కనబరుస్తున్నారు. మరోవైపు పాతకాలం ఆట వస్తువుల తయారీ ఆధారపడిన చేతివృత్తుల వారు ఉపాధి కోల్పోతున్నారు. ఏదిఏమైనా బాలల మానసికి వికాసానికి తోడ్పడే సంప్రదాయ ఆటలు కనుమరుగు అవడం విచారకరమని పలువురు అంటున్నారు.

సంప్రదాయ ఆటవస్తువులు కనుమరుగు

సంప్రదాయ ఆట వస్తువులైతే పూర్తిగా కనుమరుగవుతున్నాయి. పిల్లల ఆటవస్తువులన్నీ దాదాపు ప్లాస్టిక్‌తో తయారవుతున్నాయి. దీంతో అలనాటి ఆటల ఉనికి కనుమరుగవుతోంది. బొంగరం, ఇసురాయి, గంగిరెద్దు, గిల్లి దండ, గోటీలు, కట్టె కుర్చీలు తదితర వంటి పల్లె వాతావరణాన్ని తలపించే ఆట వస్తువులు కనిపించకుండా పోతున్నాయి. వాటిస్థానంలో ఆధునిక పరికరాలు తిష్టవేశాయి. ఇంకొన్ని రోజులు గడిస్తే వీటిని మ్యూజియంలో చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందంటే ఆశ్చర్యం కలగక మానదు. గ్రామాల్లో కుమ్మరి, కమ్మరి, వడ్రంగి, మేతరి తదితరులు తయారు చేసే బొంగరాలు, గిల్లిదండలు, కప్లం, కట్టె కుర్చీలు, నులక మంచాలు, తదితరాలు ప్రస్తుతం చూద్దామన్నా కనిపించడం లేదు. ఒకప్పుడు వీటి కోసం గంటల తరబడి వేచిఉండి తయారు చేయించుకుని ఆటలాడుకునేవారు.



గిల్లి గోనె ఆడుతున్న చిన్నారులు



గోటీలు ఆడుతున్న చిన్నారి

రోజూ ఆటలు ఆడించాలి



పాఠశాలలో ఆటలు ఆడించడంలేదు. సెల్‌ఫోన్లలోనే గేమ్స్ ఆడుకుంటున్నాం. ప్రతిభ ఉన్నవారు కూడా ఆటలకు దూరం అవుతున్నారు. పాఠశాలలో గ్రౌండ్‌లో రోజూ ఆటలు ఆడిస్తే బాగుంటుంది.

- అరవింద్‌గౌడ్, 10వ తరగతి విద్యార్థి, తెలంగాణ మోడల్ స్కూల్, జినుగుర్తి

నేటి విద్యార్థులు క్రీడలకు దూరమయ్యారు



నేటి విద్యార్థులు క్రీడలకు దూరమవుతున్నారు. సెల్‌ఫోన్లకు పరిమితమై ఆరోగ్య సమస్యలు తెచ్చుకుంటున్నా రు. శారీరకంగా, మానసికంగానే కా కుండా తినే ఆహారం కూడా సరిగ్గా ఉండటం లేదు. విద్యార్థుల శారీకంగా, మానసికంగా ధృడంగా ఉండాలంటే క్రీడలో చాలా అవసరం.

- యాదగిరి, ఫిజికల్ డైరెక్టర్, తెలంగాణ మోడల్ స్కూల్ జినుగుర్తి

రైతుల భూములను బలవంతంగా సేకరించొద్దు



విలేకరులతో మాట్లాడుతున్న ప్రజా సంఘాల నాయకులు

కొడంగల్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): ఫార్మా పేరుతో రైతుల భూములను ప్రభుత్వం బలవంతంగా సేకరించొద్దని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటయ్య, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య, కొత్తూర్ చంద్రయ్య అన్నారు. వారు కొడంగల్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవలే అధికారులపై జరిగిన దాడికి ప్రభుత్వానిదే బాధ్యత అన్నారు. ప్రభుత్వ వైఫల్యం కారణంగానే దాడి జరిగిందని ఆరోపించారు. పేద రైతుల భూములను తీసుకోకుండా కొడంగల్ ప్రాంతంలో ఉన్న 1156 ప్రభుత్వ భూములను సేకరించి ఫార్మా ఇండస్ట్రీయల్ కారిడార్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రజా సంఘాల నాయకులు అనిల్, జయప్ప, భీమేశ్, అంజి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

లగచర్ల ఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

వికారాబాద్: లగచర్లలో జిల్లా ఉన్నతాధికారులపై దాడి ఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మహేందర్, బి.మల్లేశ్ ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. గత ఆరు ఏడు నెలలుగా ఫార్మా కంపెనీకి భూములు ఇవ్వమని పలు దఫాలుగా అక్కడున్న రైతులు శాంతియుత ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం వారి అభ్యంతరాలను వినకుండా రైతులను భయభ్రాంతులకు గురి చేసి అక్రమంగా భూములు లాక్కోవాలని చూస్తోందన్నారు. నిరుపేద రైతులు సాగు చేసుకుంటున్న వ్యవసాయ భూములు కాకుండా అదే కొడంగల్ ప్రాంతంలో వేల ఎకరాలు ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా రైతులపై అక్రమంగా పెట్టిన కేసులు వెంటనే వెనక్కి తీసుకోవాలని, ఫార్మా కంపెనీ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

తాండూరు: దుద్యాల మండలం లగచర్ల ఘటనపై ప్రభుత్వమే బాధ్యత వహించాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రైతుల భూములను బల్వంతంగా సేకరించడం తగదన్నారు. ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే కొడంగల్‌లో ఉన్న 1154 ఎకరాల ప్రభుత్వ సీలింగ్ భూమిని సేకరించాలన్నారు. ప్రభుత్వ వైఫల్యం వల్లే అధికారులపై దాడి జరిగిందన్నారు. ఒకవైపు కలెక్టర్ తనపై దాడి జరగలేదని సామాజిక బాధ్యతతో స్వయంగా ప్రకటించినా ప్రభుత్వం, పోలీస్ అధికారులు గిరిజనులు, రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. అమాయక రైతులపై అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. కొడంగల్, బొంరాస్‌పేట్ మండలంలో ఇంటర్నెట్ కట్ చేసి ఆ గ్రామాల ప్రజల వ్యక్తిగత స్వేచ్ఛ, హక్కును కాలరాశారని పేర్కొన్నారు. భూములు కోల్పోతున్న రైతులను సంఘటితం చేసి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

రాష్ట్రస్థాయి బాలుర ఖోఖో పోటీలు ప్రారంభం



రాష్ట్ర స్థాయి ఖో ఖో టీమ్ సెలక్షన్, టోర్నమెంట్‌ను జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

తాండూరు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): స్కూల్, గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి 68వ అండర్-17 బాలుర ఖోఖో పోటీలు శుక్రవారం గౌతమి మోడల్ స్కూల్‌లో ప్రారంభమయ్యాయి. ఖోఖో పోటీల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉమ్మడి జిల్లాల నుంచి 120మంది విద్యార్థులు పాల్గొన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈపోటీల్లో రాష్ట్రస్థాయి ఖోఖో టీమ్‌ను ఎంపిక చేయనున్నారు. ఎంపికైన ఖోఖో టీమ్ డిసెంబర్ మొదటి వారంలో అయోధ్యలో జరిగే జాతీయస్థాయి టోర్నమెంట్‌లో పాల్గొననున్నారు. మొదటగా హైదరాబాద్ వర్సెస్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా టీమ్‌లు తలపడ్డాయి. ఈ క్రీడలను ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా జెండాను ఆవిష్కరించి ప్రారంభించారు. రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్లను ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి సన్మానించారు. క్రీడాకారులు, పీఈటీలకు గౌతమి పాఠశాల కరస్పాండెంట్ మహిపాల్ రెడ్డి భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న, అనంతయ్య, మహిపాల్‌రెడ్డి, ధారాసింగ్, బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

తాండూరులో మినీ స్టేడియం ఏర్పాటు చేస్తాం: ఎమ్మెల్యే

తాండూరులో మినీస్టేడియం ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి అన్నారు. ఖోఖో స్టేట్ మీట్ టోర్నమెంట్ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. తాండూరులో క్రీడా టోర్నమెంట్ ఏర్పాటు చేసే విధంగా వ్యాయామ ఉపాధ్యాయులు కృషిచేయాలని, తన వంతు సహకారం అందిస్తానన్నారు. మినీస్టేడియం ఏర్పాటుకు స్థలాన్ని గుర్తించే విధంగా అధికారులకు ఆదేశాలు ఇస్తామన్నారు. దౌలాపూర్‌లో త్వరలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు కానుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. నగర శివారులో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసేందుకు సీఎం కృషి చేస్తున్నారని అన్నారు.

ఈషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేడు వాలీబాల్ పోటీలు

శంషాబాద్ రూరల్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): ఈషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేడు(శనివారం) శంషాబాద్ మండల పరిధిలోని పెద్దతూప్రలో వాలీబాల్ టోర్నమెంట్‌ను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 16వ ఈషా గ్రామోత్సవంలో భాగంగా నిర్వహించే వాలీబాల్ పోటీలను రెండు రోజుల పాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. టోర్నీలో పాల్గొని ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు బహుమతులు అందించనున్నట్లు తెలిపారు.

అధికారులపై దాడి అమానుషం



మాట్లాడుతున్న సుమన్

చౌదరిగూడ, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): లగచర్లలో భూ సేకరణ విషయమై జరిగిన దాడిలో రైతుల ముసుగులో బీఆర్ఎస్ నాయకులు అధికారులపై దాడి చేయడం అమానుషమని ఎన్ఎస్‌యూఐ జిల్లా నాయకులు సుమన్ ఆరోపించారు. శుక్రవారం జిల్లేడ్ చౌదరిగూడ మండల పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు కుట్రపూరితమైన చర్యలతోనే అధికారులపై దాడి చేశారని అన్నారు. ఈ దాడి వెనక మాజీ మంత్రి కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి ఉన్నారని తెలిపారు. ప్రజాభిప్రాయ సేకరణకు వచ్చిన అధికారులపై బీఆర్ఎస్ గుండాలు దాడిచేయడం అప్రజాస్వామ్యం, బీఆర్ఎస్ నాయకుల తెలివిలేని, చేతకాని చర్యలకు నిదర్శనమని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ నాయకులు మహేందర్, కార్తికరెడ్డి, నిసార్, డానియేల్, భరత్, సుమేర్‌లు పాల్గొన్నారు.

మెథడిస్టు జాతరలో పెరిగిన భక్తుల రద్దీ



ఏసుక్రీస్తు శిలువ వద్ద ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

ధారూరు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): ధారూరు మెథడిస్టు జాతరలో భక్తుల రద్దీ పెరిగింది. క్రైస్తవ భక్తులు శుక్రవారం జాతర ప్రాంగణానికి అధిక సంఖ్యలో చేరుకున్నారు. భక్తుల రద్దీ పెరగటంతో జాతర ప్రాంగణంలో సందడి వాతావరణం నెలకొంది. ప్రధాన వేదిక వద్ద ఉన్న ఏసుప్రభువు శిలువవద్ద క్రైస్తవ భక్తులు కొవ్వొత్తులు వెలిగించి ప్రార్థనలు చేశారు. ముఖద్వారం సమీపంలో ఉన్న శిలువ వద్ద కూడా భక్తుల ప్రార్థనలు కొనసాగాయి. కాగా పాస్టర్ల ఏసుక్రీస్తు దైవ సందేశాలు, భజనలు, కీర్తనలు, పాటలతో జాతర ప్రాంగణం మారుమోగింది. ఉత్సవాల్లో తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పాల్గొని ప్రార్థనలు చేశారు. ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని మతాల విశ్వాసాలను గౌరవిస్తూ వారి అభివృద్ధికి పాటుపడుతోందన్నారు.

కోట్ల శ్రీనివాస్‌కు ఘన సన్మానం



ఆమనగల్లు, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా నియమితులైన ఆమనగల్లు మండలం శెట్టిపల్లి గ్రామానికి చెందిన కోట్ల శ్రీనివాస్‌కు శుక్రవారం మాజీ సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవి సత్యం ఆధ్వర్యంలో అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో శ్రీనివాస్‌ను పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు కోట్ల జగన్, యాచారం వెంకటేశ్వర్లుగౌడ్, నాయకులు గౌని నర్సింహగౌడ్, యాదయ్యగౌడ్, తదితరులు ఉన్నారు.

గురునానక్ బోధనలు అనుసరణీయం



గురునానక్ జయంతిలో శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహ, హన్మ

కడ్తాల్, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): గురునానక్ బోధనలు, ఆయన చూపిన మార్గం అందరికీ అనుసరణీయమని పీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. విశ్వమానవాళి శ్రేయస్సు కోసం గురునానక్ చేసిన కృషి మరువలేనిదని తెలిపారు. మండల కేంద్రంలోని పాలశీతలీకరణ కేంద్రం ఎదుట శుక్రవారం సిక్కుల ఆరాధ్యదైవం, విశ్వగురువు గురునానక్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువు సర్దార్ చరణ్‌సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమానికి శ్రీనివాస్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హన్మనాయక్, డీసీసీ ప్రధాన కార్యదర్శి బీక్యనాయక్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బీచ్యనాయక్‌లతో కలిసి గురునానక్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. వృద్ధులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సిక్కు గురువుల బోధనలు, గురునానక్ జీవన విధానం ప్రపంచానికి సన్మార్గాన్ని చూపించాయని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. అన్ని మతాలను సమ దృష్టితో చూడాలని, సమాజ శ్రేయస్సుకు ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ చేగూరి వెంకటేశ్, మాజీ సర్పంచ్ శంకర్, నాయకులు లక్‌పతి నాయక్, రామకృష్ణ, కిషన్, చందర్, రాందాస్, దేవేందర్‌సింగ్, సక్రుసింగ్, తులసీరామ్, హీరాసింగ్ పాల్గొన్నారు.

నోవాటెల్ హోటల్‌లో దిల్ లూంనటి షో

- దల్జీత్ సింగ్ ఆటపాటలతో హుషారు
- వేలాది తరలివచ్చిన ప్రేక్షకులు
- భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు



ఎయిర్‌పోర్టు నోవాటెల్ ఏరీనాలో దిల్ లూంనటీ షోలో నృత్యాలు చేస్తున్న యువతి, యువకులు

శంషాబాద్ రూరల్, నవంబర్ 15 (ఆంధ్రజ్యోతి): పాపులర్ సింగర్ దల్జిత్ సింగ్ దిల్ లూంనటీ షో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ ఎయిర్‌పోర్టు నోవాటెల్ హోటల్ ఏరీనాలో శుక్రవారం రాత్రి నిర్వహించారు. రాత్రి 7 గంటలకు ప్రారంభమైన ఈ షో ప్రముఖ సింగర్ దల్జిత్ సింగ్ ఆటపాటలతో యువతీయువకులు కేరింతలు కొట్టారు. దల్జిత్ సింగ్ సాంగ్స్‌కు యువత స్టెప్పులు చేశారు. ఈ షోకు దాదాపు 20 వేల మంది ప్రేక్షకులు హాజరయ్యారని నిర్వాహకులు పేర్కొన్నారు. వేలాది మంది ప్రేక్షకులు రావడంతో ఆర్‌జీఐఏ పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అసలే అంతర్జాతీయ విమానాశ్రయం కాబట్టి విమాన ప్రయాణికుల రాకపోకలు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రతలు తీసుకున్నారు. ఈ షో మూడున్నర గంటల పాటు కొనసాగింది.

ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ అధికారుల నోటీసులు

ఎయిర్‌పోర్టు నోవాటెల్ హోటల్‌లో జరుగుతున్న దిల్ లూంనటీ షోకు ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ అధికారులు నోటీసులు జారీ చేసినట్లు ఈవెంట్ నిర్వాహకులు వెల్లడించారు. వెల్ఫేర్ అధికారుల పర్మిషన్ లేకుండా షో నిర్వహిస్తున్నారని, భారీ డీజే సౌండ్ సిస్టమ్స్ ఏర్పాటు చేయడంపై వారు మండిపడ్డారు. దిల్ లూంనటీ షోకు చిన్న పిల్లలను అనుమతించడంపై అధికారులు అభ్యంతరం వ్యక్తం చేసి నోటీసులిచ్చినట్లు పేర్కొన్నారు.

ఎన్నాళ్లీ నిరీక్షణ!

- అయోధ్య చౌరస్తా రైల్వేగేటుతో ప్రయాణికుల అవస్థలు
- అరగంటకోసారి గేటు వేస్తున్న సిబ్బంది
- నాలుగేళ్లుగా ముందుకు సాగని రైల్వే అండర్ పాస్ పనులు


అయోధ్య చౌరస్తా రైల్వే గేటు

మేడ్చల్ టౌన్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ అయోధ్య చౌరస్తా రైల్వే గేటుతో స్థానికులకు ఇబ్బందులు తప్పడంలేదు. రైళ్ల రాకపోకలతో గేటు గడిగడిక్కి. గేటు పడటంతో గేటుకు ఇరువైపులా వాహనాలు కిలోమీటర్ల పొడవున నిలిచిపోతున్నాయి. ఫలితంగా గమ్యస్థానాలకు సకాలంలో చేరుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మేడ్చల్ చెక్‌పోస్ట్-గండిమైసమ్మ రోడ్డులోని అయోధ్య చౌరస్తా రైల్వేగేటు వాహనదారులకు ఆటంకంగా నలిచింది. నిత్యం వాహనాల రద్దీతో ఉండే ఈరోడ్డుపై వంతెన నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. మేడ్చల్ పట్టణం నుంచి గుండ్లపోచంపల్లి, మియాపూర్, కూకట్‌పల్లి, చందానగర్, హైటెక్ సిటీ, పటాన్‌చెరు వెళ్లే వాహనాలకు ఈ రోడ్డు షార్ట్‌కట్ మార్గం కావడంతో 24గంటల పాటు వాహనాల రాకపోకలు కొనసాగుతాయి. తరచూ రైల్వేగేటు పడటంతో గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోందని ప్రయాణికులు వాపోతున్నారు.

ప్రత్యామ్నాయ మార్గంలేక తంటా

మండలంలోని మేడ్చల్, గుండ్లపోచంపల్లి, గౌడవెల్లి గ్రామాల రైల్వేగేట్లను తొలగించి వాటి స్థానంలో అండర్ పాస్ ఏర్పాటు చేసి పనులు చేపడుతున్నారు. ఈపనులు ప్రారంభించి నాలుగు సంవత్సరాలు కావస్తున్నా ఇంతవరకు పనులు పూర్తి కాలేదు. దీంతో రైల్వేగేటు దాటి అటువైపు వెళ్లే వాహనాలకు మేడ్చల్-గండిమైసమ్మ రోడ్డు తప్ప ప్రత్యామ్నాయ మార్గం లేదు. దీంతో స్థానికులు గత్యంతరం లేక మేడ్చల్-గండిమైసమ్మ రోడ్డుపై ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ విషయమై పలుమార్లు రైల్వే అధికారులకు వినతులు సమర్పించినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందని స్థానికులు చెబుతున్నారు. ఈ గంటల తరబడి నిరీక్షించలేక కొందరు వాహనదారులు టోల్ చార్జీలు చెల్లించి రింగ్‌రోడ్డు పైనుంచి గమ్యస్థానాలకు చేరుకుంటున్నారు.

వంతెన ఏర్పాటు చేయాలి



అయోధ్య చౌరస్తా రైల్వే గేటును తొలగించి వంతెన ఏర్పాటు చేయాలి. మేడ్చల్ నుంచి గుండ్లపోచంపల్లికి వచ్చే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం గేటు పడటంతో అటు వైపు నుంచి వెళ్లాలంటే స్థానికులు భయపడుతున్నారు. రైల్వే శాఖ అధికారులు వంతెన నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలి.
- బేరి బాలరాజ్, గుండ్లపోచంపల్లి

విద్యార్థులు, ఉద్యోగులకు ఇబ్బందులు

గుండ్లపోచంపల్లి, మైసమ్మగూడ ప్రాంతాల్లో కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, వేర్‌హౌజ్‌లలో పనిచేసే ఉద్యోగులు అనుకున్న సమయానికి గమ్యస్థానాలకు చేరుకోలేకపోతున్నారు. ప్రతీ అరగంటకు ఓసారి గేటు పడుతుండటంతో ఒక్కసారిగా గేడు ఇరువైపులా వాహనాలు కిక్కిరిసి ముందుకు సాగని పరిస్థితి నెలకొంటుంది. కొన్ని సందర్భాల్లో రైళ్ల రాకపోకలు ఎక్కువగా ఉండటంతో వేసిన గేటును గంటవరకు తీయడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో గేటు వద్ద పెద్దఎత్తున వాహనాలు నిలిచి భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది. దీంతో విద్యార్థులు, ఉద్యోగులు కళాశాలలు, కార్యాలయాలకు సకాలంలో చేరుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా రైల్వే అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రైల్వే వంతెన ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

అండర్ పాస్ పనులు పూర్తి చేయాలి



నాలుగు సంవత్సరాల నుంచి నత్తనడకన కొనసాగుతున్నకండ్లకోయం-గుండ్లపోచంపల్లి రైల్వేఅండర్ పాస్ పనులు త్వరగా పూర్తి చేస్తే ఇబ్బందులు తొలుగుతాయి. గత్యంతరం లేక చాలామంది అయోధ్య చౌరస్తా వైపు నుంచి వచ్చి రైల్వేగేటు వద్ద ట్రాఫిక్‌లో ఇరుక్కుని ఇబ్బందులు పడుతున్నారు.
- అమరం హేమంత్ రెడ్డి, గుండ్లపోచంపల్లి


గేటు పడటంతో నిలిచి పోయిన వాహనాలు

భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి వేడుకలు

- భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు
- కార్తీక దీపాలు వెలిగించిన భక్తులు


మేడ్చల్ టౌన్: గుండ్లపోచంపల్లి శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు

మేడ్చల్ టౌన్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : కార్తీక పౌర్ణమి వేడుకలు మేడ్చల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం సాయంత్రం ఆలయాలయాల వద్ద మహిళలు పెద్దఎత్తున దీపాలు వెలిగించారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీలక్ష్మీ నారాయన స్వామి వారి ఆలయంలో నిర్వహించిన లక్ష దీపోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్థానిక కౌన్సిలర్ దొడ్ల మల్లికార్జున్ ముదిరాజ్, అమరం సరస్వతి ఆధ్వర్యంలో మహిళలు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అత్వేల్లి వెంకటేశ్వర ఆలయంలో నిర్వహించిన పూజల్లో డీసీసీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, పీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు సుధీర్‌రెడ్డి, కూన శ్రీశైలం యాదవ్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.


ఘట్‌కేసర్: శివారెడ్డిగూడలో ధ్వజస్తంభం చుట్టూ కార్తీక దీపాలు వెలిగిస్తున్న భక్తులు

ఘట్‌కేసర్: కార్తీక పౌర్ణమి సందర్భంగా ఘట్‌కేసర్ పరిధి శివారెడ్డిగూడలో గల శ్రీదండ్లగడ్డ ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో ఘట్‌కేసర్‌లోని శివాలయంలో, ఎన్ఎఫ్‌సీ నగర్‌లోని శివాలయం, రామాలయాల్లో, పోచారం మున్సిపాలిటీ పరిధిలోని సర్వమంగళ సమేత స్పటికలింగేశ్వర దేవాలయంలో జరిగిన పూజల్లో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

వికారాబాద్: కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో తెల్లవారుజాము నుంచే భక్తుల సందడి నెలకొంది. ఆలయం ముందు 365ఒత్తులతో దీపాలు వెలిగించారు.


ఘట్‌కేసర్ రూరల్: దీపాలు వెలిగిస్తున్న భక్తులు

ఘట్‌కేసర్ రూరల్: కార్తీక పౌర్ణమి సందర్భంగా అవుషాపూర్, అంకుశాపూర్, ఎదులాబాద్, కొర్రెముల, ప్రతాప్‌సింగారంలలోని శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి కార్తీక దీపాలను వెలిగించారు. ఎదులాబాద్‌లోని శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జునస్వామి ఆలయంలో భక్తులు తెల్లవారుజాము నుంచి ప్రత్యేకపూజలు, అభిషేకాలు నిర్వహించి, కార్తీక దీపాలను వెలిగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు కంట్ల శంకరప్ప, ఓం ప్రకాష్, ఆలయ పూజారి శ్యామ్ కుమార్ పాల్గొన్నారు.

తాండూరు: కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని భద్రేశ్వర దేవాలయంలో శుక్రవారం శివుడిని ప్రత్యేకంగా అలంకరించారు. భద్రాచల ఆలయం, కాళికాదేవి మందిరం, శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం, పాత తాండూరు వేంకటేశ్వర దేవాలయం, శివాలయం, కోటేశ్వర ఆలయంలో భక్తులు ప్రత్యేకపూజలు చేశారు.

ధారూరు: మండలంలో కార్తీక పౌర్ణమిని పండుగను పురస్కరించుకుని ఇళ్లలో గౌరీ వ్రత పూజలు నిర్వహించారు. మహిళలు ఉసిరికాయలతో దీపాలను వెలిగించారు. ధారూరు వీరభద్రేశ్వర ఆలయంలో మహిళలు దీపాలు వెలిగించారు.


వికారాబాద్: బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఎస్పీ దంపతుల పూజలు


వికారాబాద్: అనంతపద్మనాభస్వామిని దర్శించుకుంటున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు మాదవరెడ్డి, వడ్లనందు

పూడూరు: కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీసోమేశ్వర ఆలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, సెంట్రల్ ఫిలీం సెన్సార్ బోర్డు సభ్యుడు మల్లేశ్ పటేల్ పాల్గొన్నారు. ఆలయ కమిటీ నిర్వాహకులు ఆయనను శాలువాతో సన్మానించారు.


వికారాబాద్: దీపాలు వెలిగిస్తున్న యువతులు


ధారూరు: ధారూరులోని వీరభద్రేశ్వర ఆలయంలో కార్తీక దీపాలను వెలిగిస్తున్న మహిళ

క్రైం కార్నర్

ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య

మేడ్చల్ టౌన్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో ఓ యువకుడు చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన మండలంలోని రావల్‌కోల్‌లో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మధ్యప్రదేశ్‌కు చెందిన దీపక్ లాల్‌సింగ్(20) రావల్‌కోల్ గ్రామ సమ్మక్క సారక్క పరిశ్రమలో కూలీగా పనిచేస్తున్నాడు. గురువారం రాత్రి గ్రామ సమీపంలోని చెట్టుకు ఉరేసుకుని అనుమానాస్పదంగా మృతిచెంది ఉండగా స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని కిందికి దింపి పోస్టుమార్టం నిమితం గాంధీ ఆస్పత్రికి తరలించారు. స్థానికుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సత్యనారాయణ తెలిపారు.

మూడు ఇళ్లు, ఒక దుకాణంలో చోరీ

ధారూరు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నాగారంలో శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత మూడు ఇళ్లు, ఒక దుకాణంలో చోరీ జరిగింది. దుండగులు బంగారం, వెండి వస్తువులు, నగదును అపహరించుకెళ్లారు. బాధితులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన కావలి నర్సింహులు కుటుంబం ఇంటి తాళంవేసి రెండు రోజల క్రితం యాలాల మండలం దేవనూర్‌లోని తమ బంధువుల ఇంటికి వెళ్లారు. ఇదే అదనుగా ఇంటి తాళాలను విరగగొట్టి ఇంట్లోకి ప్రవేశించిన దొంగలు వేర్వేరు గదుల్లో ఉన్న రెండు బీరువా లాకర్లను పగలగొట్టారు. అందులో ఉన్న మూడు తులాల బంగారం వస్తువులు(నాను, పుస్తె, చిన్న ఉంగరాలు), 45 తులాల వెండి గొలుసులు, కడియాలు, రూ.17వేలు నగదును చోరీ చేశారు. అదేవిధంగా వడ్డె సంజయ్య ఇంటి తాళాలను విరగొట్టి పెట్టెలో ఉన్న రెండున్నర తులాల బంగారం వస్తువులు, రూ.50వేల నగదును ఎత్తుకెళ్లారు. పెట్టెను గ్రామ శివారులోని పీతిరోని వాడుకలో పడేశారు. ఎరుకల లక్ష్మి దుకాణం వెనుక నుంచి తలుపులకు ఉన్న తాళంను విరగొట్టి దుకాణంలో ఉన్న రూ.10వేల నగదును చోరీ చేశారు. కాగా హైదరాబాద్‌లో ఉంటున్న మరొకరి ఇంటి తాళాలు విరగొట్టగా ఆఇంట్లో దొంగలకు ఏమి దొరకలేదు. సమాచారం అందుకున్న ఎస్ఐ వేణుగోపాల్‌గౌడ్ సిబ్బందితో గ్రామానికి వెళ్లి చోరీకి గురైన ఇళ్లను పరిశీలించారు. క్లూస్ టీంను రప్పించి ఆధారాలను సేకరించారు. పీతిరోని వాడుకలో దొంగలు పడేసిన పెట్టెను పోలీసులు పరిశీలించారు. ఈ ఘటనపై బాధితులు కావలి నర్సింహులు, సంజయ్యలు శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేయగా విచారణ జరుపుతున్నారు.

రోకలితో మోది తల్లిని హతమార్చిన కొడుకు

యాలాల, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): రోకలిబండతో మోది కొడుకు తల్లిని హత్య చేశాడు. ఈ ఘటన మండల పరిధిలో శుక్రవారం జరిగింది. రూరల్ సీఐ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ శంకర్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని జక్కేపల్లికి చెందిన బొల్లె చంద్రమ్మ(80) కొడుకు బల్లె వెంకటయ్య జులాయిగా తిరుగుతూ మద్యానికి బానిస య్యాడు. మద్యం కోసం డబ్బులు ఇవ్వాలని తరచూ తల్లిని వేధించేవాడు. గురువారం రాత్రి పింఛన్ డబ్బులు ఇవ్వాలని, లేదంటే బంగారం ఇవ్వాలని తల్లితో గొడవపడ్డాడు. చంద్రమ్మ డబ్బులు ఇచ్చేందుకు నిరాకరించడంతో ఆగ్రహానికి గురైన వెంకటయ్య ఇంట్లో నుంచి రోకలి బండను తెచ్చి తల్లి ఛాతి, కాళ్లపై గట్టిగా మోదాడు. దీంతో ఆమె అక్కడికక్కడే మృతిచెందింది. గ్రామస్తుల సమాచారం మేరకు పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించారు. విషయం తెలుసుకున్న తాండూరు డీఎస్పీ, సీఐ, ఎస్ఐ గ్రామానికి వెళ్లి విచారించారు. మృతదేహాన్ని తాండూరులోని ప్రభుత్వ జిల్లా ఆస్పత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శంకర్ తెలిపారు.

దైవదర్శనానికి వెళ్లి వ్యక్తి అదృశ్యం


దశరథం

బంట్వారం, నవంబరు15 (ఆంధ్రజ్యోతి): దైవ దర్శనానికి వెళ్లి ఓ వ్యక్తి అదృశ్యమయ్యాడు. వివరాల్లోకి వెళ్తే.. బంట్వారం గ్రామానికి చెందిన సౌట దశరథం(40) నాలుగు రోజుల క్రితం దైవ దర్శనం నిమిత్తం శ్రీశైలం ఆలయానికి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి బయల్దేరాడు. నాలుగు రోజులు గడుస్తున్నా దశరథం ఇంటికి తిరిగి రాకపోవటంతో కుటుంబసభ్యులు ఆయనకు ఫోన్‌చేయగా స్పందించలేదు. దీంతో ఆందోళనగురైన కుటుంబసభ్యులు తెలిసిన వారిని ఆరాతీసినా ఆయన జాడ దొరకలేదు. దీంతో దశరథం కుమారుడు ప్రవీణ్ ఫిర్యాదుతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. ఆచూకీ తెలిసిన వారు 9701502602, 9177714734 ఫోన్ నంబర్లకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ శ్రీశైలం కోరారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత

బషీరాబాద్, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): నంద్యానాయక్‌తండాకు చెందిన చవాన్ వెంకటేష్ నెలరోజుల కిందట బైక్‌పై వెళ్తుండగా సెల్‌ఫోన్ పోగొట్టుకున్నారు. అప్పట్లో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈక్రమంలో బషీరాబాద్ పోలీసులు సీఈఐఆర్ అప్లికేషన్ ఉపయోగించి పోయిన ఫోన్‌ను వెతికి పట్టుకున్నారు. శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో బాధిత వ్యక్తికి ఏఎస్ఐ నారాయణ ఫోన్‌ను అందజేశారు. ఎవరైనా ఫోన్లు పోగొట్టుకుంటే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు.

ఇళ్లకు రాని యువకులు

(5వ పేజీ తరువాయి)

జీవనంపై అంతగా పడకున్నా.. లగచర్ల, రోటిబండ తండాలో మాత్రం తీవ్రంగా ప్రభావం చూపింది. దాడి జరిగిన తరువాత పోలీసుల అరెస్టులు ఉంటాయని అనుమానించిన యువకులు తమ గ్రామాలను వదిలిపెట్టి పారిపోయారు. గత సోమవారం అర్ధరాత్రి పోలీసులు అందుబాటులో ఉన్న వారిని అరెస్టుచేసి విచారణ జరిపిన అనంతరం మంగళవారం 30మందిని విడుదల చేయడంతో ఆయా తండాలతో పాటు లగచర్లలో ప్రజల్లో భయాందోళనలు కొంత తగ్గాయి. రెండు రోజులుగా ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వచ్చి తమ తమ పనుల్లో నిమగ్నమయ్యారు. బుధవారం లగచర్లలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి పర్యటించి ధైర్యం చెప్పారు. గ్రామంలో ఉన్న రైతులు గురువారం నుంచి వ్యవసాయ పనులకు వెళ్లారు. ఇదిలా ఉంటే, మూడు రోజులుగా ఇంటర్నెట్ సేవలను నిలిపివేయడంతో ఆన్‌లైన్ సేవలు అందుబాటులో లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎట్టకేలకు ఇంటర్నెట్ సేవలు అందుబాటులోకి రావడంతో ఆన్‌లైన్ సేవలు ప్రారంభమయ్యాయి.

వీడని భయాందోళనలు

లగచర్లలో అధికారులపై దాడి సంఘటనతో సమీపంలో ఉన్న రోటిబండ, పులిచర్ల కుంట తండాల ప్రజల్లో ఇంకా భయాందోళనలు వీడలేవు. దాడుల నేపథ్యంలో తమను ఎక్కడ అరెస్టు చేస్తారోనని చాలా మంది యువకులు తమ ఇళ్లకు చేరుకోలేదు. ప్రధానంగా పులిచర్లకుంట, రోటిబండ తండాల్లోని ప్రజల్లో భయాందోళనలు తగ్గలేవు. ఈ తండాల్లో మహిళలు మాత్రమే ముందుకు వచ్చి అరెస్టయిన తమ వారిని విడిపించుకునేందుకు పరిగి, హైదరాబాద్‌లో ప్రధాన నాయకులను కలుస్తున్నారు. ఎప్పటి మాదిరిగానే ఈ గ్రామాల్లో జన జీవన పరిస్థితులు రావాలంటే మరో రెండు, మూడు రోజులు పట్టే అవకాశం ఉందని తెలుస్తోంది.

రేపే గ్రూప్-3 పరీక్ష

(5వ పేజీ తరువాయి)

హాజరు కావాల్సి ఉంటుంది. ఉదయం సెషన్‌లో 9.30 గంటల తరువాత, మధ్యాహ్నం 2.30 గంటల తర్వాత పరీక్ష కేంద్రాల్లోకి అభ్యర్థులను అనుమతించేది లేదని అధికారులు స్పష్టం చేస్తున్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల వేలి ముద్రలు బయో మెట్రిక్ విధానం ద్వారా సేకరించనున్నారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులకు ఇబ్బందులు ఏర్పడకుండా అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు.పరీక్ష ప్రారంభమై ముగిసే వరకు కేంద్రాల్లో నుంచి అభ్యర్థులను, ఇన్విజిలేటర్లను బయటకు అనుమతించరు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉండనుంది. పరీక్ష జరిగే సమయంలో కేంద్రాల వద్ద ఉండే జిరాక్స్ సెంటర్లను మూసివేయనున్నారు.

పటిష్ట బందోబస్తు: ఎస్పీ నారాయణరెడ్డి

వికారాబాద్: ఈనెల 17, 18వ తేదీల్లో జరుగనున్న గ్రూప్-3 పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని ఎస్పీ నారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 118 మంది పోలీసు అధికారులతో భద్రతా ఏర్పాట్లు చేశామన్నారు. అందులో ఇద్దరు సీఐలు 11మంది ఎస్ఐలు 29 మంది ఏఎస్ఐలు హెడ్‌కానిస్టేబుల్స్, 76మంది కానిస్టేబుళ్లు బందోబస్తులో పాల్గొంటారన్నారు. ఏమైనా ఇబ్బందులు తలెత్తితే ఆయా పరిధిలోని పోలీస్ అధికారులకుగానీ, డయల్ 100కు ఫోన్‌చేయాలన్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సెంటర్లను జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ సందర్శించారు. ఆయన వెంట అబ్జర్వర్ శ్రీధర్, రిజినల్ కోఆర్డినేటర్ నరేంద్రబాబులు ఉన్నారు.

గోల్‌మాల్!

(5వ పేజీ తరువాయి)

డీలర్లే పేర్కొంటున్నారు. ఇక్కడ గోదాం పాయింట్‌కు ఇన్‌చార్జిగా డిప్యూటీ తహసీల్దార్ స్థాయి అధికారి ఉప్పటికీ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిదే హవా కొనసాగుతోంది. గోదాం ఇన్‌చార్జి నామమాత్రంగానే ఉంటారని, అంతా తనదే నడుస్తుందని, కనీస మర్యాద లేకుండా వ్యవహరిస్తుంటారని డీలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సదరు ఉద్యోగి తీరుతో తీవ్రంగా నష్టపోతున్నామని రేషన్‌డీలర్లు వాపోతున్నారు.

పరిగి నుంచి...

పరిగి గోదాం పాయింట్ నుంచి పూడూరు, దోమ, కులకచర్ల, పరిగి మండలాలకు బియ్యం సరఫరా చేస్తారు. పరిగి నుంచి దాదాపుగా 180కి పైగా రేషన్‌షాపులకు ప్రతి నెల దాదాపుగా 12 వేల క్వింటాళ్ల బియ్యం సరఫరా అవుతోంది. రైస్ మిల్లుల నుంచి ప్రభుత్వ ప్రధాన స్టాక్‌పాయింట్‌లకు సరఫరా కావాలి. అలా కాకుండా నేరుగా నియోజకవర్గాల పరిధిలోని గోదాములు (ఎంఎల్ఎస్‌పాయింట్)లకు వస్తుంది. ఇక్కడ నామమాత్రంగా ఎంట్రీ చేసుకుని అదే వాహనాల్లో అక్కడి నుంచి గ్రామాలోని రేషన్ దుకాణాలకు సరఫరా చేస్తున్నారు. అయితే ఇక్కడ బియ్యం తూకం, నాణ్యతను పరిశీలించి అన్ని సక్రమంగా ఉంటేనే రేషన్ దుకాణాలకు పంపించాల్సి ఉండగా అలా జరగడం లేదు. ఈ క్రమంలో ఎంఎల్ఎస్ పాయింట్‌లో అవకతవకలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ప్రతి బస్తా తూకం చేసి పంపంచాల్సి ఉంటుంది. అలా కాకుండా బస్తాల చొప్పున లెక్కగా గ్రామాలకు పంపుతున్నారు. ఒక్క గన్నీ బ్యాగ్‌లో మూడు నుంచి ఐదు కిలలో వరకు తరుగు వస్తుందని డీలర్లు చెబుతున్నారు. క్వింటాల్ బియ్యానికి ఐదు నుంచి పది కిలోల వరకు తరుగు వస్తుందని చెబుతున్నారు. అంతేకాకుండా చిరిగిపోయిన గన్నీ బ్యాగులు వాడుతుండడంతో బియ్యం నేలపాలవుతున్నాయి. బియ్యం తక్కువగా రావడంతో డీలర్లు తీవ్రంగా నష్టపోతున్నామని వాపోతున్నారు. తరుగు తీయని కారణంగా ఇలా గోదాం ఇన్‌చార్జికి 100 నుంచి 150 క్వింటాళ్ల వరకు బియ్యం మిగులుతాయని చెబుతున్నారు.

అక్రమాలకు తావులేకుండా సరఫరా

రేషన్ బియ్యం సరఫరాలో అక్రమాలకు తావులేకుండా సరఫరా చేస్తున్నాం. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా గ్రామాల్లోని రేషన్ దుకాణాలకు పంపిస్తున్నారు. ఇక్కడ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి డీలర్లను ఇబ్బంది పెడితే తమ దృష్టికి తీసుకురావాలి. తమ పర్యవేక్షణ లేకుండా జరుగదు. ఇలా ఏమైనా జరిగిగే సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటాం.
-నవీన్‌కుమార్‌రెడ్డి, గోదాం ఇన్‌చార్జి, పరిగి

పరిగి అదనపు డీఎస్పీగా శ్రీనివాస్


డీఎస్పీ శ్రీనివాస్

పరిగి, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): పరిగి అదనపు డీఎస్పీగా ఎన్.శ్రీనివాస్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన పరిగి సీఐగా పనిచేస్తూ డీఎస్పీగా ఉద్యోగోన్నతి పొందారు. ప్రస్తుతం పరిగి డీఎస్పీగా పనిచేస్తున్న కరుణసాగర్‌రెడ్డి లగచర్ల ఘటన కేసు విచారణ చేపట్టారు. ఈకేసు దర్యాప్తును వేగవంతం చేసేందుకు శ్రీనివాస్‌ను నియమించారు. లగచర్ల కేసు దర్యాప్తు ఫైనల్ నివేదిక తర్వాత శ్రీనివాస్‌కు పరిగి డీఎస్పీగా పూర్తి బాధ్యతలు అప్పగించే అవకాశమున్నట్లు పోలీస్‌వర్గాలు తెలిపాయి.

ఉమ్మడి జిల్లా వాలీబాల్ జట్టుకు ఎంపిక

పరిగి, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): పరిగిలోని జడ్పీహెచ్ఎస్‌నెం.01 పాఠశాల 8వతరగతి చదువుతున్న రాకేష్ అండర్14 ఉమ్మడి జిల్లా వాలీబాల్ జట్టుకు ఎంపికయ్యాడు. ఈ నెల 16, 17, 18 తేదీల్లో మెదక్ జిల్లా చేగుంటలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో ఉమ్మడి జిల్లా జట్టు నుంచి ఆడనున్నాడు రాకేష్‌ను శుక్రవారం ఎంఈవో గోపాల్, పీడీ ఎండీ ఖాజా, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.

సంక్షిప్తంగా..

గ్రూపు-3 పరీక్షా ఏర్పాట్లు పూర్తి

పరిగి: ఈనెల 17, 18 తేదీల్లో జరుగనున్న గ్రూపు-3 పరీక్ష నేపథ్యంలో పరిగిలోని కేటీఎస్, పల్లవి డిగ్రీ కళాశాల, న్యూబిల్లియంట్‌స్కూల్, విజ్ఞాన్ జూనియర్ కళాశాల, ఒగాబిఈడి కళాశాల్లో పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధిస్తున్నట్లు ఎస్ఐ సంతోష్ తెలిపారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

యాలాల/కులకచర్ల: యాలాల మండలంలోని దేవనూరు, పేర్కంపల్లి గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి వరి కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. అదేవిధంగా చౌడాపూర్ మండలంలోని మరికల్, మల్కాపూర్, కల్మన్‌కాల్వ, కొత్తపల్లి గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను డీసీసీబీ డైరెక్టర్ కనకం మొగులయ్య ప్రారంభించారు.

ఘనంగా శ్రీ తుల్జ భవానీ ఎల్లమ్మ జాతర

బషీరాబాద్: మండలంలోని దామర్‌చెడ్ గ్రామంలో శ్రీ తుల్జ భవానీ మాత సహిత ఎల్లమ్మ దేవస్థానం జాతర శుక్రవారం వైభవంగా జరిగింది. పీఠాధిపతి బోయ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, పల్లకీసేవ, మధ్యాహ్నం బోనాలు నిర్వహించారు. ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు.

వైభవంగా రక్తమైసమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన

యాలాల: మండలంలోని దౌలాపూర్‌లో రక్తమైసమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. శుక్రవారం ఉదయం నుంచి అమ్మవారి ప్రతిష్ఠాపన కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి వేర్వేరుగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

మర్పల్లి: బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు కేపీ.రాజు కార్యకర్తలకు సూచించారు. మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో శుక్రవారం మండల అధ్యక్షుడు రమేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేశ్‌యాదవ్, నాయకులు యాదవరెడ్డి, గణేశ్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

మేడ్చల్ టౌన్: పట్టణంలోని 33/11కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో చేపడుతున్న మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 10:30గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు సూర్యనగర్, ఆర్టీసీ కాలనీ, నవోదయ వెంచర్, మల్లి కార్జున్ వెంచర్లలో విద్యుత్ అంతరాయం కలుగుతుందని అధికారులు తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

తాండూరు రూరల్: నారాయణపూర్ గ్రామానికి చెందిన ఉప్పరి నర్సింహులు తల్లి ఉప్పరి రత్నమ్మ మృతిచెందగా ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్‌రెడ్డి శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

దోమ: మండలంలోని మోత్కుర్‌లో కారుకొండ లక్ష్మయ్య గురువారం రాత్రి మృతి చెందగా కేఎస్ఆర్ ట్రస్టు వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

దిశ కమిటీ సభ్యుడి ఎంపిక

కులకచర్ల: జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సభ్యుడిగా కులకచర్ల మాజీ సర్పంచ్, బీజేపీ నాయకుడు జానకిరామ్‌ను నియమిస్తూ జిల్లా అభివృద్ధి సమన్వయ, పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు, చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్‌రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రహ్లాద్‌రావు ఆయనను సన్మానించారు.

మత్స్య సహకార సంఘాలకు అండగా కాంగ్రెస్

పరిగి/కులకచర్ల: మత్స్య సహకార సంఘాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని డీసీసీ ఉపాధ్యక్షుడు భీమ్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీఎస్.ఆంజనేయులు అన్నారు. పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి ఆదేశానుసారం శుక్రవారం మండలంలోని బొమ్మిరెడ్డిపల్లి గ్రామంలోని మంగోని చెరువులో చేపపిల్లలను వదిలారు. అదేవిధంగా పరిగిలోని లక్నాపూర్ ప్రాజెక్టులో మత్స్యసహకారం ప్రధానకార్యదర్శి దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు అనెం నర్సింహులు మత్స్యశాఖ ఏడీ వెంకటయ్యతో కలిసి లక్షా 33 వేల చేప పిల్లలను వదిలివారు

కులగణన సర్వే గడువును పొడిగించాలి

బొంరాస్‌పేట్: ప్రభుత్వం చేపడుతున్న కులగణన సర్వే గడువును పొడిగించాలని యూటీఎఫ్ మండల అధ్యక్షుడు గౌరారం గోపాల్ కోరారు. మండలంలోని వడిచర్ల గ్రామ పాఠశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతీ ఎన్యూమరేటర్ 50 కుటుంబాలు సర్వే చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.


అక్రమంగా మట్టి తరలిస్తే చర్యలు తీసుకోవాలి

పరిగి: ప్రభుత్వ భూముల్లో అక్రమ మైనింగ్ చేస్తున్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ డివిజన్ కార్యదర్శి ఫీర్‌మహ్మద్, బీకేఎంయూ జిల్లా కార్యదర్శి ఎం.వెంకటేశ్ తదితరులు డిమాండ్ చేశారు. రంగాపూర్‌లోని మట్టితరలింపు స్థలాలను శుక్రవారం పరిశీలించారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోకపోతే ఆందోళనలు చేస్తామని తెలిపారు. నాయకులు చంద్రయ్యలు పాల్గొన్నారు.

డ్రైనేజీ నిర్మాణానికి చర్యలు

పరిగి: పరిగి పట్టణమంతా అండర్ డ్రైనేజీని నిర్మిస్తామని పరిగి మునిసిపల్ చైర్మన్ ఎం.అశోక్ అన్నారు. శుక్రవారం మునిసిపల్ పరిధిలోని 8, 15 వార్డుల్లో అండర్ డ్రైనేజీ పనులను ప్రారంభించారు.

ఉచిత కంటివైద్య శిబిరం


వైద్య శిబిరంలో కళ్లమందు వేస్తున్న కౌన్సిలర్ గోపాల్

వికారాబాద్, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): మెరికన్ లేజర్ ఐ ఆస్పత్రి ఆధ్వర్యంలో వికారాబాద్ పరిధిలోని మద్గుల్ చిట్టంపల్లి గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ ఓబు లేజ్, బిజినెస్ డెవలపర్ సందీప్‌కుమార్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించగా స్థానిక కౌన్సిలర్ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నర్సింహులు, అనంతరాములు, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో ట్రాఫిక్ ఇబ్బందులు


ఎన్టీఆర్ చౌరస్తాలో ట్రాఫిక్ ఇబ్బందులు

వికారాబాద్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): కార్తీక పౌర్ణమి అనంతగిరి శ్రీ అనంతపద్మనాభ జాతర, ధారూరు జాతర నేపథ్యంలో వికారాబాద్ పట్టణంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయి. ముఖ్యంగా ప్రధాన కూడలి అయినా ఎన్టీఆర్, బీజేఆర్ చౌరస్తాలో వాహనాల రద్దీ నెలకొంది. మూడు రోజులు జాతర నేపథ్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

అనంతగిరిలో సినిమా షూటింగ్.. భక్తులకు ఇబ్బందులు

టాలీవుడ్ యంగ్ హీరో విజయ్‌దేవరకొండ నటిస్తున్న ఓ సినిమా షూటింగ్ అనంతగిరి అడవుల్లో కొనసాగుతోంది. మూడు రోజులుగా ఇక్కడ యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరిస్తుండటంతో అనంతగిరి ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. చిత్ర బృందం శుక్రవారం పుష్కరిణికి వెళ్లేమార్గంలో ఎవరినీ వెళ్లనీయకుండా బౌన్సర్లతో కాపాలా పెట్టారు. మీడియాతోనూ దురుసుగా వ్యవహరించారు. ఫారెస్ట్ అధికారుల సహకారం వల్లే ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, జాతర సమయంలో ఈ సినిమా షూటింగ్‌లకు అనుమతులు ఎలా ఇస్తారంటూ భక్తులు మండిపడుతున్నారు. సినిమా వాళ్లు ఇష్టానుసారంగా చెట్లు విరగొట్టినా పట్టించుకోకపోవడంపై స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.